# స్నేహం

## ఎం.వి.ఆర్. రామకృష్ణ

హఠాత్తుగా మెలకువ వచ్చింది నాకు!

అప్పుడే.... పన్నెండు గంటల్లో ఆఖరి గంట కొట్టి ఊరుకుంది గోడ గడియారం!

గోడ గడియారం కొట్టిన గంటలకే నాకు మెలకువ వచ్చిందా?

'కాదు....' అన్నట్లు.... వీధి తలుపు చప్పుడైంది.

మంచం మీదినుండి లేవకుండా చెవులు రిక్కించి విన్నాను... సందేహం లేదు ... ఎవరో తలుపు తడుతున్నారు....

రాత్రి పన్నెండు గంటలకు.... ఈ అర్ధరాత్రవేళ ఎవరు వచ్చి ఉంటారో నాకు అర్థం కాలేదు.

లేచి... స్విచ్ వేశాను

చిక్కని వెన్నెలలా గది నిండా నిండి పోయింది ట్యూబ్ లైట్ కాంతి

వీధి తలుపు మళ్ళీ చప్పుడైంది

"ఎవరది...." అడిగాను.

అర్ధరాత్రిపూట వివరాలడక్కుండా తలుపు తీయడం నాకు అలవాటులేదు.

"నేను...." ఆవతలినుండి వచ్చింది. సమాధానం.

పరిచయమైన కంఠస్వరమే....

తలుపు తీశాను.

బయట చీకటిలో ఉన్నాడు. మహేష్!

అంత చీకటిలో కూడా.... అతని తలమీద, చేతికి ఉన్న బేండేజీలు నన్నాకర్షించాయి.

"అరే! ఏమిటా కట్లు. లోపలికిరా...." అన్నాను. ఆతృతగా! మహేష్... లోనికి వచ్చాడు.

వెలుతురులో.... అతని తలమీద, చేతికి ఉన్న కట్లు మరింత స్పష్టంగా చూడగల్గాను.

బాగా బలమైన గాయాలకుగాని అంత పెద్ద కట్లు కట్టరని నాకు తెలుసు!

"ఏమిటా కట్లు, మహేష్! ఏమైంది!" అన్నాను ఆతృతగా

వాడు నా మాటలు వినిపించుకోనట్లు గదంతా కలియచూసి, తిన్నగా వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు.

కూర్చుని.... "దాహంగా ఉందిరా...." అన్నాడు.

కూజాలోని నీరు.... గ్లాసులో పోసి అందించాను

గటగట తాగేసి, మళ్ళీ కావాలన్నాడు. గాసు తరవాత గ్లాసు మొత్తం కూజాలోని నీరంతా ఖాళీ చేశాడు!

నీళ్ళు తాగిన తరువాత... తృప్తిగా త్రేన్చి.." చాలా థేంక్స్‌రా. రాఘవా! దాహం.... దాహం అని గొంతు చించుకు అరచినా ఒక్కడూ గుక్కెడు నీళ్ళు పొయ్య లేదు. అందుకే నీదగ్గరకు వచ్చాను ..." అన్నాడు, నా కండ్లలోనికి చూస్తూ!

వాడేం మాట్లాడుతున్నాడో నాకు అంతు బట్టలేదు!

"మంచినీళ్ళ కోసం.... సిరిపురంనుంచి కాకినాడ వచ్చాడా! తలమీది దెబ్బ ప్రభావంతో.... మతి తప్పి మాట్లాడ్డం లేదు కదా...." అనుకున్నాను.

"లేదు..." అన్నాడు, మహేష్!

నేను తృళ్ళిపడ్డాను.... 'నేను మనసులో అనుకున్న దాన్ని యిట్టే గ్రహించేశాడు'.

వాడు నవ్వుతూ నావైపే చూస్తున్నాడు.

వాడి కళ్ళు.... గాజు కండ్లలా, పేలవంగా ఉన్నాయి చూపుల్లో జీవంలేదు!

అప్పటిగాని నాకు.... మహేష్ గాయాల విషయం మళ్ళీ గుర్తుకు రాలేదు!

సోఫాలో వాడి పక్కనే కూర్చొని, "మహేష్.... ఆ దెబ్బలేమిటి?" అని అడిగాను

మహేష్.... తేలిగ్గా నవ్వేశాడు. "కంగారు పడకు, భాయ్! చేయి విరిగింది, తల పగిలింది. అది నిన్నటి విషయం. ఇప్పుడు చాలా సుఖంగా ఉంది. నొప్పిలేదు. నువ్వేం బెంగ పెట్టుకోకు...." అన్నాడు!

"చేయి విరిగి, తల పగిలితే, కట్లు కట్టించుకొని, తిరుబడిగా అర్ధరాత్రవేళ నన్ను చూడాని వచ్చాడా! అలా నిజంగానే వచ్చాడంటే నమ్మదగిన విషయమేనా?" అని ఆలోచించే టంతలో. 'మహేష్‌కు నాటకాల అనుభవ ముందనే విషయం చటుక్కున గుర్తువచ్చింది నాకు

నాకు బాగా గుర్తుంది... అవి మేం కాలేజీలో చదివేరోజులు. హాస్టలులో ప్రక్క రూం అతనితో పందెంవేసి కోయరాజువేషం వేసుకొని కాలేజీ బ్యూటీ అని పేరుపడిన అరుణ యింటికి వెళ్ళి ఆ పిల్ల చేయి పట్టుకొని జాతకం చెప్పి, అర్ధరూపాయి బిళ్లా, శేరుబియ్యం, పాతపంచ దక్షిణగా పుచ్చుకొని పందేన్ని గెల్చుకున్నాడు! స్టేజి నాటకాలలో చాలా సార్లు ప్రైజులిచ్చి కొట్టేశాడు

"అంటే ఈ కట్లూ, దెబ్బలూ అంతా మేకప్పే నన్నమాట! ఈ మేకప్ వేసుకుని వీడీ పూట్లో ఆడబోయే నాటకం ఏమై ఉంటుంది? అనుకున్నాను వాడివైపే చూస్తూ!

వాడూ నావైపే చూస్తున్నాడు, నవ్వుతూ!

"బాగానే ఉంది నీ ఆలోచన. వెరీగుడ్!" అన్నాడు!

అవి మేము ఫోర్త్‌ఫారం చదువుతున్న రోజులు. జోగారావుగారు మా తెలుగుమాష్టరుగారు ఆయన దగ్గరో పుస్తకముండేది ఆ పుస్తకమేమిటో మాకు తెలీదుగాని... అదంటే మాష్టరుగారికి ప్రాణమని మాత్రం తెలుసు. దాన్నొక్కసారి చూడాలని చాలా కుతూహలపడేవారం




ఎదుటివాడి ఆలోచనల్ని చదివేయడం మహేష్‌కు చిన్నప్పటినుండీ అలవాటు!

నేనూ నవ్వేశాను.... "ఇంతకూ ఈ వేషం లోని అంతరార్థం ఏమిటో! అయినా ఈ రాత్రి పుడే వేయాలా, వేషం! రేపు పొద్దున్నే కట్టుకోవచ్చుగా, ఈ బేండేజీలు" అన్నాను.

భలేవాడివే...." అని నవ్వి...."అసలీ వేషాన్ని నిన్న మధ్యాహ్నం సర్కారువారి ఆస్పత్రిలో వేశాను. డాక్టరే మేకప్ ఆర్టిస్టు! తెలుసా!" అన్నాడు.

"కబుర్లు బాగానే చెస్తావు" అని, వాడి బేండేజ్ లేనిచేతిమీద తట్టాను. తట్టి తృళ్ళిపడ్డాను.

కొలిమిలా .... టెంపరేచర్ మండిపోతున్నది....

"జ్వరం మండిపోతూంది .. చెప్పవేం!" అన్నాను కోపంగా :

"ఈజిట్ !" అని భుజాలు ఎగరేసి...." కంగారు పడకు.. అదే చల్లబడిపోతుంది...." అన్నాడు చాలా తేలిగ్గా.

"అదే చల్లబడటమేమిటి ? మతిలేకుండా వాగకు. ముందు నీకు రెస్ట్ కావాలి. లే....నిద్ర పోదువుగాని..."అంటూ లేచాను.

కానీ మహేష్ లేవలేదు.

"కూర్చోరా రాఘవా! వాగురించి మవ్వేం కంగారుపడకు. ప్లీజ్" అన్నాడు.

వాడ్ని తిట్టుకుంటూనే, కూర్చున్నాను.

"తిడితే తిట్టావులే!" అని క్షణం ఆగి ... కళ్ళు మూసుకొని దీర్ఘంగా నిట్టూర్చాడు....! తిరువాత నెమ్మదిగా కళ్ళు తెరిచి, నావైపు చూస్తూ ఉండిపోయాడు....

"ఏమిటా చూపు...." నవ్వాను.

మహేష్ నవ్వలేదు...." ఒరే రాఘవా! నీకంటె నాకు మంచి స్నేహితుడెవరున్నారురా! నీతో మాటాడ్డం. నిన్నుచూస్తూ కూర్చోవడం... ఇంతకంటెనాకేం కావాలి!" అన్నాడు అర్ద్రింగా!

వాడి గొంతులో పలికిన మార్దవానికి నేను చలించిపోయాను.అవును.... మేమిద్దరం చాలా మంచి స్నేహితులం! అవసరార్థం కలిసిన స్నేహం కాదుమాది! ఏ నిర్వచనానికి అందని మనసులు పెనవేసుకున్న స్నేహం మా యిద్దరిదీ :

"నీకు గుర్తుంది కదురా రాఘవా! జోగారావు మాష్టరుగారి కోపం! పాపం భలే మాష్టరు గారులే" అన్నాడు, మహేష్....గతస్మృతుల అలల వడిలోనికి జారిపోతూ!

అవి మేము ఫోర్త్‌ఫారం చదువుతున్న రోజులు. జోగారావుగారు మా తెలుగు మాష్టరు గారు ఆయన దగ్గరో పుస్తకముండేది. ఆ పుస్తకమేమిటో మాకు తెలీదుగాని....అదంటే మాష్టరుగారికి ప్రాణమని మాత్రం తెలుసు.

వీలయితే దాన్నొకసారి చూడాలని ప్రతివాళ్ళం చాలా కుతూహలపడేవారం ! ఓరోజు ఆయన ఆ పుస్తకాన్ని టేబిలుమీదపెట్టి ఎందుకో బయటకు వెళ్ళారు. అదే అదననుకొని లేచి పుస్తకం తిరగేశాను. కంగారు కారణంగా అట్ట చినిగి చేతికొచ్చింది.

ఇంకేముంది ! నాకు గుండె ఆగినంత పనైంది! మాష్టారువస్తారు పుస్తకానికి జరిగిన స్థితికి.... నన్ను చీరి ఎండేస్తారు. తప్పదు ! దెబ్బలు తినడమంటే నాకు చెప్పలేనిభయం.

కాస్సేపటిలో మాష్టరుగారు రానే వచ్చారు. వచ్చీ రావడంతో పుస్తకాన్ని తీశారు. ఊడిన అట్ట జారి కిందపడింది !

కిందపడిన అట్టను నమ్మలేనట్లు చూశారు ముందు. తరువాత ఆయన కళ్ళు చింతనిప్పులే అయాయి "ఎవరి పని ఇది !" అంటూ హుంకరించారు.

ఆయన చేతిలో ఆ రోజు నాకు చావు తప్ప దనిపించింది. చెమట పట్టేసింది. గడగడ వణికిపోసాగాను.

"మాట్లాడరేం...." గర్జించాడాయన.

ఎవరూ నోరు విప్పలేదు.

ఎవడినో పట్టుకొని, చెవి మెలేసి క్షణంలో నిజం చెప్పించేస్తాడాయన

ఆ తరువాత....

'తప్పదు. నిజం చెప్పేయాలి.' అని నిర్ణయించుకుని.... నీరసంగా లేవబోయాను...

ఇంతలో... వెనుకబెంచీ నుండి "నేను" అంటూ లేచాడు, మహేష్ నా వైపే చూస్తూ.

'మాట్లాడకుండా కూర్చో....' అని ఆజ్ఞాపిస్తున్నాయి వాడి చూపులు. వాడి ధైర్యానికి ఫలితం నాకు తెలుసు.

నా బదులు శిక్ష అనుభవించడం అన్యాయమనీ. నాకు తెలుసు పుస్తకాన్ని చించింది నేనే నని క్లాసులో అందరికీ తెలుసు. అయినా ఎవరూ తరువాత మాష్టరుగారి కా విషయాన్ని చెప్పకపోవచ్చు.

కానీ...

ఇంకా నేను ఆలోచిస్తూండగానే. మాష్టరుగారి పేక బెత్తం మహేష్ శరీరాన్నంతా తాకి, తాకి సంతృప్తి చెందింది !

దెబ్బలు తిన్నాడు గానీ, కిక్కురమనలేదు వాడు.

క్లాసు అయిపోయిన తరువాత వాడ్ని కౌగలించుకొని భోరున ఏడ్చేశాను

వాడు మాత్రం నవ్వేశాడు "ఛ అదేం పని ఆడపిల్లలా ! ఇప్పుడేమైందని...." అన్నాడు. నిజంగా ఏమీ కానట్లే !

ఆ సంఘటనతో మహేష్ పెద్ద హీరో అయిపోయాడు !

పాత స్మృతుల కెరటాల నుండి బయట పడి చూస్తే మహేష్ నా వైపే చూస్తున్నాడు నవ్వుతూ !

"ఆ పుస్తక మేమిటో తెలుసా !" అన్నాడు.


"తెలీదు...., నీకు తెలుసా !"

"ఆహా ! దెబ్బలు తిన్న తరువాత ఓ రోజు చూశాను. అది కామశాస్త్రం" అన్నాడు, గట్టిగా నవ్వి !

నిజంగా ఈనాటి వరకూ అదేం పుస్తకమో నాకు తెలీదు.

"నిజం ?" అన్నాను, నమ్మలేనట్లు.

అవునన్నట్లు తలాడించాడు, మహేష్ "అందుకే ఆపుస్తకమంటే ఆయనకు ప్రాణం! ముసలితనంలో తోడు" అంటూ మళ్ళీ నవ్వాడు.






కోతి

"కోతినుండి పుట్టాడు మనిషి మనం పూజించే ఆంజనేయులు కూడా కోతే" సైన్సు మాస్టారు పాఠం చెబుతున్నారు.

అంతలోకి. ఎక్కడినుంచో క్లాసులోకి కోతి ప్రవేశించింది.

"ఒరేయ్....దాన్ని కొట్టండి. కర్రలు తీసుకోండి. రాళ్ళు విసరండి..." అరిచారు మాస్టారు.

- వి. ఉష (గుంటూరు)

వాడు నవ్వుతూంటే ఎక్కడో దూరంగా కొండలు ప్రతిధ్వనించినట్లు అనిపించింది !

హైస్కూలు చదువైపోయిన తరువాత ఇద్దరం బి.ఏ.లో చేరాం. తరువాత నేను యూనివర్సిటీకి వెళ్ళాను. వాడు మాత్రం చదువు మానేసి రాజకీయాల్లోకి దిగాడు. యువజన విద్యాకేంద్రం, స్వయం ఉపాధి పథకం అంటూ మొదలుపెట్టి మెల్లగా ఊళ్ళోవాళ్ళ హృదయాల్లోకి చొచ్చుకుపోయాడు. ప్రస్తుతానికి పంచాయితీ ప్రెసిడెంట్‌గా పోటీ చేస్తున్నాడు. ఈ సారి ఎన్నుకునే వారు ప్రజలు కాబట్టి మహేష్‌కు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి !

నేనుకాకినాడలో లెక్చరర్‌గా 'ఎప్పాయింట్' అయిన తరువాత చాలాసార్లు 'ఆ పని ఈపని అంటూ వచ్చాడు. నేను కూడా సిరిపురం వెళ్ళినపుడు చూశాను.... మనవాడి పలుకుబడి బాగా పెరిగింది.

ఆ ఆసరా చూసుకునే పంచాయితీ ప్రెసిడెంట్ పదవికి నామినేషన్ వేశాడు.

"ఎలా వుంది నీ ఎలక్షన్ ప్రాపగాండా !" అంటూ అడిగాను.

తీరా అడిగిన తరువాత నేనలా అడిగి ఉండక పోవాలనిందనుకున్నాను, వాడి ముఖం చూశాక.

మహేష్ ముఖం ఎర్రగా అయిపోయింది. కండ్లుజ్వాలలేఅయాయి తీవ్రమైన సంక్షోభంలో పడినట్లు మనిషి ఊగిపోయాడు.

నేను కంగారు పడ్డాను...

"మహేష్ ఏమైంది నీకు ! అన్నాను.




'ఇద్దరు భార్యల్ని ఒకే ఇంట్లో వుంచి ఎలా కాపురం చేయగలుగుతున్నావోయ్," అడిగాడు రామారావు, రాజారావుని.

"వాళ్ళిద్దరూ ఒకే ఇంట్లో వున్నా, నేనుండేది మూడో భార్య ఇంట్లో" అసలు సంగతి చెప్పాడు రాజారావు.

- విట్టీ (నేలకొండపల్లి)

ఆతృతగా!

మహేష్ మాట్లాడలేదు. పళ్ళు నూరుతున్న సవ్వడి! గోడగడియారం గుండెలు పగిలేలా మూడు కొట్టింది. చటుక్కున లేచి నిలబడ్డాడు మహేష్.

"నేను వెళ్ళాలి ...." అన్నాడు, ఎటో చూస్తూ!

"మహేష్ .." వారించబోయాను.

వినిపించుకోలేదు. తల తిప్పి నా వైపు చూశాడు.

ఆ కండ్లలోని భావం ... అదేమైనా కావచ్చు....శరీరం గగుర్పొడిచేదిగా ఉంది.

"నేను వెళ్తున్నాను...! గుడ్‌బై ...." అన్నాడు, తీక్షణంగా చూస్తూ!

అతని చూపు... నా హృదయాన్నంతా తిరగేసి చూసినట్లు ....నాలోని శక్తినంతా లాగేసినట్లు

నన్ను హిప్నటైజ్ చేసినట్లు.... అనిపించి-మహేష్‌ను ఆపలేకపోయాను.

మహేష్ .... వెళ్ళిపోయాడు.

వాడు వెళ్ళిన కొన్ని క్షణాలు అచేతనంగా ఉండిపోయాను. ఒక్కసారి గదంతా చల్లబడినట్లయి....చిన్నగా.... లోపలినుండి వణుకు మొదలైంది.

ఆత్రంగా గుమ్మంవైపు పరుగెత్తాను.... మహేష్‌ను ఆపాలని....

కానీ అప్పటికే అతను కనిపించనంత దూరం వెళ్ళిపోయాడు. రోడ్డుకు రెండువైపులా పరికించి చూశాను.

వాడి జాడలేదు;

* * *

మర్నాడు ఉదయం నేను లేచేసరికి బారెడు పొద్దెక్కింది! కాలకృత్యాలు తీర్చుకొని.... కాలేజీకి బయల్దేరే ప్రయత్నంలో ఉండగా.... వచ్చారు, నాన్నగారు!

"ఏరా....కాలేజీకేనా!" అంటూ అడిగారు.

ఔనన్నాను. ఆయన, సోఫాలో కూర్చుని, ముఖానికిపట్టిన చమట తుడుకుంటుంటే.... ఫ్లాస్కులోని కాఫీని కప్పులో పోసి అందించాను.

కాఫీ కప్పుఅందుకుని.. రెండుసార్లుసిప్ చేసి.. ఇబ్బందిగా కదిలి, నావైపొకసారి చూసి.... తలవంచుకున్నారాయన!

ఏదో తీవ్రమైన విషయం చెప్పదలుచుకున్నారని....ఆ విషయాన్నెలా చెప్పాలో తెలీక....ఇబ్బంది పడుతున్నారని గ్రహించాను.

ఏమని అడగాలో నాకూ అర్థంకాలేదు.

అందుకే మౌనంగా ఆయన ముందు కూర్చున్నాను.

ఆయన ...చిన్నగా దగ్గి, గొంతు సవరించుకొని అన్నారు. "మన మహేష్.... పావం" పోయాడు. అన్నారు, ప్రతి అక్షరం వత్తి పలుకుతూ!

పక్కనే పిడుగుపడినట్లు అదిరిపడ్డాను. నేనే చచ్చిపోయానని చెప్పినట్లయింది, నాకు...

నాన్నగారు చెప్తున్నారు.

"వెధవ.. విలేజ్ పాలిటిక్స్! పాత ప్రెసిడెంట్ చౌదరిలేడూ.. వాడి పనేయిది! ఎలక్షన్లలో ఓడిపోతానేమోనని భయపడి.. మొన్న మధ్యాహ్నం నడి రోడ్డుమీద రౌడీలతో కొట్టించాడు. తలపగిలింది, ఒక చేయి విరిగింది...."

నాకు కళ్ళు బైర్లు కమ్మినట్లయింది. మొన్న మధ్యాహ్నమా?

నాన్నగారు చెప్పుకుపోతున్నారు. "వెంటనే ఆస్పత్రిలో చేర్చాం. డాక్టర్ లాభంలేదన్నాడుగాని....పాపం చాలా శ్రమ తీసుకున్నాడు. తలకు, చేతులకు కట్లు కట్టాడు."

"డాక్టరే.. మే కప్ ఆర్టిస్ట్...." చెవిలో గింగురు మంటున్నాది!

"పాపం.. దాహం, దాహం అంటూ తెగ కలవరించాడు. మధ్యలో నిన్నుకూడా! రాఘవా.. నువ్వయినా మంచినీళ్ళివ్వరా.... అనేవాడు. నీరు పడితె మనిషి తప్పకుండా చచ్చిపోతాడని.. డాక్టర్ నీరు యివ్వలేదు. అలా పలవరిస్తూనే.. నిన్న రాత్రి పన్నెండు గంటలకు ప్రాణం వదిలాడు...." చెప్పటం ఆపి దీర్ఘంగా నిట్టూర్చారాయన!

"నిన్న రాత్రి పన్నెండు గంటలకా....?" అదిరిపడ్డాను.

నా అదురుపాటు ఆయన గమనించలేదు...

"ఔను. రాత్రి పన్నెండింటికే! గోడ గడియారం పన్నెండు కొడుతుండగా, ప్రాణం వదిలాడు...." అన్నారాయన.... కళ్ళద్దాలుతీసి, చెమర్చిన కళ్ళు తుడుచుకుంటూ.

మహేష్.. మహేష్.... స్నేహితుడివని నాకు కనిపించి మరీ వెళ్ళావా....మహేష్.... నీ స్నేహంతో.. నాకు చెప్పిపోవాలని వచ్చావా...." అని.. తలపీక్కొని భోరున ఏడుస్తున్న నన్ను చూసి నాన్నగారు గాభరాగా నన్ను రెండు చేతుల్తో పొదవి పట్టుకున్నారు.

*

బర్‌స్టైంది!

